నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 12 2025
suryachitramagazine@gmail.com



# 75 వసంతాల స్టైల్ రాజా రజనీకాంత్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025




# 75 వసంతాల స్టైల్ రాజా రజనీకాంత్

**2025 డిసెంబర్ 12న రజనీకాంత్ 75వ పుట్టినరోజును పురస్కరించుకుని ప్రత్యేక వ్యాసం**

**సాధారణ కుటుంబంలో జన్మించి తన స్టైల్‌తో అంతర్జాతీయ గుర్తింపు పొంది సూపర్‌స్టార్ స్థాయికి ఎదిగిన నటుడు రజనీకాంత్. కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్నారు. మేకప్ లేకుండా బట్టతల, మాసిన గడ్డం, సాధారణ వ్యక్తిలా కనిపించే రజనీకాంత్ ఒక్కసారి మేకప్‌వేస్తే చాలు ఆ నడకలో రాజసం ఉట్టిపడుతుంది. యువహీరోలు సైతం అసూయపడేలా ఆయన స్టైలే ప్రత్యేకంగా కనిపిస్తుంది. అభిమానులకు దేవుడు. కృషి, క్రమశిక్షణ, అంకితభావంతో ప్రపంచ సినీ ప్రేక్షకుల హృదయాలను జయించిన మహనీయుడు రజనీకాంత్. తమిళనాట రజనీకాంత్‌ను గుడిలో దైవంలా పూజించే అభిమానులున్నారు. కొత్త చిత్రం విడుదలైతే చాలు కటౌట్లకు పాలాభిషేకం చేసే అభిమానులు ఉన్నారు. తన స్టైల్‌తో ప్రపంచవ్యాపితంగా గుర్తింపు పొందిన రజనీకాంత్ పుట్టినరోజు డిసెంబర్ 12. ఈ నేపథ్యంలో ఆయన జీవిత విశేషాలు తెలియజేస్తూ అందిస్తున్న ప్రత్యేక వ్యాసం.**

## బాల్యం

రజనీకాంత్ 1950 డిసెంబరు 12వ తేదీన అప్పటి మైసూరు రాష్ట్రంలోని బెంగళూరులో ఒక మరాఠీ కుటుంబంలో జన్మించారు. ఈయన అసలు పేరు శివాజీరావు గైక్వాడ్. మరాఠా సామ్రాజ్యపు చక్రవర్తి ఛత్రపతి శివాజీ స్ఫూర్తితో ఆయనకు ఆ పేరు పెట్టారు. వీరి ఇంట్లో మరాఠీ, బయట కన్నడ భాషా మాట్లాడేవాళ్ళు. రజనీకాంత్ తల్లి జిజాబాయి గృహిణి, తండ్రి రామోజీరావు గైక్వాడ్ పోలీస్ కానిస్టేబుల్. ఈ కుటుంబం మహారాష్ట్ర పూణె సమీపంలోని మావడి కడెపత్తార్ నుంచి బెంగళూరుకు వలస వచ్చారు. నలుగురు పిల్లల్లో రజనీకాంత్ అందరికన్నా చిన్నవారు. ఈయన అన్నల పేర్లు సత్యనారాయణ రావు, నాగేశ్వరరావు, అక్క అశ్వత్ బాలూభాయి. 1956లో రామోజీరావు పదవీ విరమణ తర్వాత వీరి కుటుంబం బెంగళూరులోని హనుమంతనగర్‌కు వచ్చి అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. రజనీకాంత్ తొమ్మిదేళ్ళ వయసులో తల్లిని కోల్పోయారు.

## విద్యాభ్యాసం

రజినీకాంత్ గావిపురం ప్రభుత్వ కన్నడ మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రాథమిక విద్య నభ్యసించారు. చిన్నతనంలో చురుకైన విద్యార్థిగా ఉండేవారు. క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్ ఆటల ఆయనకు అమితమైన ఆసక్తి ఉండేది. ఇదే సమయంలో రజనీకాంత్ అన్నలు ఆయనను రామకృష్ణ మఠంలో చేర్పించారు. ఇక్కడ ఆయనకు వేదాల, సంప్రదాయాలు, చరిత్ర బోధించేవారు. అలా ఆయనకు బాల్యం నుంచి ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి కలిగింది. ఒకవైపు ఆధ్యాత్మిక పాఠాలలో విద్యాభ్యాసం, మరోవైపు అక్కడ నాటకాలలో కూడా పాల్గొనేవారు. ఒకసారి మఠంలో ఏర్పాటు చేసిన పౌరాణిక నాటకంలో ఏకలవ్యుడి స్నేహితుడి పాత్రలో నటించినందుకుగాను ఆయన నటనకు కన్నడ కవి డి.ఆర్. బెంద్రే ప్రశంసలు లభించాయి. నాటి నుండి ఆయనకు నటన పట్ల క్రమ క్రమంగా ఆసక్తి పెరుగుతూ వచ్చింది.



## ఉద్యోగం- నట జీవితం

పాఠశాల విద్య పూర్తి కాగానే, రజనీకాంత్ కూలీగానే కాక అనేక పనులు చేశారు. తర్వాత బెంగుళూరు ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్‌లో బస్ కండక్టర్‌గా ఉద్యోగం వచ్చింది. కన్నడ నాటక రచయిత టోపి మునియప్ప తన పౌరాణిక నాటకాలలో ఒక దానిలో నటించే అవకాశం ఇచ్చిన తర్వాత నాటకాలలో పాల్గొనడం కొనసాగించారు. ఒక ప్రకటనను చూసిన తర్వాత కొత్తగా ఏర్పడిన మద్రాస్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో నట శిక్షణ తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. అతని నిర్ణయానికి కుటుంబం పూర్తిగా మద్దతు ఇవ్వనప్పటికీ, అతని స్నేహితుడు, సహోద్యోగి ఐన రాజ్ బహదూర్ రజనీకాంత్‌ను సంస్థలో చేరేలా ప్రోత్సహించి, ఆర్థికంగా మద్దతు ఇచ్చారు. శిక్షణా సంస్థలో ఉన్న సమయంలో తమిళ చిత్ర దర్శకుడు కె.బాలచందర్ రజనీకాంత్‌ను గుర్తించి సినిమాలో నటించే అవకాశం కల్పించారు. అప్పటికే తమిళనాట సినీ పరిశ్రమలో శివాజీ గణేశన్ ప్రజాదరణ పొందారు. ఆ గందరగోళాన్ని నివారించడానికి బాలచందర్ శివాజీ పేరును కాకుండా తెరమీద రజనీకాంత్ అని మార్చారు. అలాగే తమిళం మాట్లాడటం నేర్చుకోమని దర్శకుడు బాలచందర్ ఆయనకు సలహా ఇచ్చారు . రజనీకాంత్ వెంటనే ఆ సలహాను అనుసరించి తమిళభాషను నేర్చుకున్నారు.

1975లో కె.బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన అపూర్వ రాగంగళ్ చిత్రంతో రజనీకాంత్ ప్రస్థానం ప్రారంభించారు. ఈ సినిమాలో కథానాయికగా నటించిన శ్రీవిద్య మాజీ భర్తగా రజనీకాంత్ చిన్నపాత్ర వేశారు. ఈ చిత్రంలో వయసులో పెద్ద తేడాలున్న వారి మధ్య బాంధవ్యాల గురించిన కథ ఉంటుంది. ఇది విడుదలైనప్పుడు కొన్ని వివాదాలను కూడా చవి చూసింది. అయినా విమర్శకుల ప్రశంసలు అందుకుని 1976 లో జరిగిన జాతీయ చలనచిత్ర పురస్కారాలు మూడింటిని చేజిక్కించుకుంది. ఆంగ్ల దినపత్రిక ద హిందులో కొత్త నటుడు రజనీకాంత్ చక్కగా నటించాడని ప్రశంసిస్తూ వార్తలు వచ్చాయి. తర్వాత రజనీకాంత్ నటించిన చిత్రం పుట్టణ్ణ కనగల్ దర్శకత్వం వహించిన కథా సంగమ (1976). ఈ సినిమాలో రజనీకాంత్ చివర్లో ఒక రౌడీ పాత్రలో కనిపించారు. కొత్తలో కొన్నాళ్ళు ప్రతినాయక పాత్రలు పోషించారు. తర్వాత దర్శకుడు బాలచందర్ తాను తమిళంలో రూపొందించిన అవల్ ఒరు తొడర్ కత్తై (1974) కి తెలుగు పునర్నిర్మాణమైన అంతులేని కథ (1976) సినిమాలో నటించే అవకాశం కల్పించారు. తదుపరి మూండ్రు ముడిచ్చు సినిమాలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు. ఈ సినిమాలో రజనీ సిగరెట్ పైకి ఎగరేసి కాల్చే స్టైల్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. 1976లో ఆయన నటించిన చిత్రం బాలు జేను. ఈ సినిమాలో కథానాయికను ఏడిపించే ప్రధాన విలన్ పాత్ర పోషించారు. 1977లో బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన అవర్‌గళ్, భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన 16 వయదినిలే చిత్రాల్లో ఇలాంటి పాత్రల్లోనే నటించారు. 1977 మధ్యలో తెలుగులో మొట్టమొదటి సారిగా చిలకమ్మ చెప్పింది అనే తెలుగు సినిమాలో కథానాయకుడిగా నటించారు.

## గుర్తింపు

1978లో రజనీకాంత్ తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన 20 సినిమాలు విడుదలయ్యాయి. ఇందులో మొదట పి. మాధవన్ దర్శకత్వం వహించిన శంకర్ సలీం సిమోన్‌లో నటించారు. ఈ సినిమాలో రజనీ ముగ్గురు కథానాయకుల్లో ఒకరు. తర్వాత కన్నడ నటుడు విష్ణువర్ధన్‌తో కలిసి కిలాడీ కిట్టు అనే సినిమాలో నటించారు. అనంతరం సూపర్ స్టార్ కృష్ణతో కలిసి అన్నదమ్ముల సవాల్ అనే చిత్రంలో రెండో కథానాయకుడుగా నటించారు. ఈ సినిమాకు కన్నడ మాతృకలో కూడా రజనీకాంత్ అదే పాత్రలో నటించారు. ఎం. భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన భైరవి చిత్రం రజనీకాంత్ సోలో హీరోగా నటించిన తొలి

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





2వపేజీ తరువాయి...

తమిళ చిత్రం. ఈ సినిమాతోనే ఆయనకు సూపర్‌స్టార్ అనే బిరుదు వచ్చింది. ఈ సినిమా డిస్ట్రిబ్యూటర్లలో ఒకడైన ఎస్.థాను 35 అడుగుల ఎత్తైన రజనీకాంత్ కటవుట్ ఏర్పాటు చేశారు. ఆ తరువాత రజని 1979 లో విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావుతో కలిసి టైగర్ అనే తెలుగు సినిమాలో నటించారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ రజనీ హిందీ చిత్రాలలో కూడా నటించారు. హిందీ కథానాయకుడు అమితాబ్ బచ్చన్ తన రోల్ మోడల్ గా పేర్కొనే రజనీకాంత్, అమితాబ్ హిందీలో నటించిన చిత్రాల పునర్నిర్మాణాలలో కథానాయకుడిగా నటించడం ఈ దశకంలోనే ప్రారంభమైంది. 1978లో వచ్చిన శంకర్ సలీం సిమోన్ సినిమా, 1977 లో అమితాబ్ హీరోగా వచ్చిన అమర్ అక్బర్ ఆంథోనీ సినిమాకు పునర్నిర్మాణం. అదే సినిమా రామ్ రాబర్ట్ రహీమ్ అనే పేరుతో తెలుగులో పునర్నిర్మిస్తే అందులో కూడా రజనీ నటించడం విశేషం. 1970వ దశకంలో మొత్తం 11 హిందీ చిత్రాల పునర్నిర్మాణాలలో రజనీ నటించడం విశేషం. 1983 వచ్చే సరికి తమిళంలోనే కాక తెలుగు, కన్నడ భాషల్లో కూడా బాగా ప్రాచుర్యం పొందిన నటుడు అయ్యారు. అదే సంవత్సరంలో అమితాబ్ బచ్చన్, హేమమాలినిలతో కలిసి అంధా కానూన్ అనే బాలీవుడ్ చిత్రంలో తొలిసారిగా నటించారు. 1990వ దశకానికి వచ్చే సరికి రజనీకాంత్ కమర్షియల్ హీరోగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ దశకంలో విడుదలైన సినిమాలు బాక్సాఫీసు వద్ద మంచి విజయం సాధించాయి. ఈ దశకంలో రజినీకాంత్ తొలి సినిమా పనక్కరన్ (1990) మంచి విజయం సాధించింది. తర్వాత అదే సంవత్సరంలో అతిశయ పిరవి అనే సినిమాలో నటించారు. ఇది చిరంజీవి హీరోగా 1988లో వచ్చిన యముడికి మొగుడు చిత్రానికి పునర్నిర్మాణం. 1991లో ధర్మ దొరై అనే సినిమాలో నటించారు. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీసు వద్ద ఓ మాదిరి
వసూళ్ళు రాబట్టాయి.

## బాషాతో రికార్డు

1995 లో సురేష్ కృష్ణ దర్శకత్వంలో వచ్చిన బాషా సినిమా పరిశ్రమలో రికార్డు సృష్టించింది. బాషా చిత్రంలో 'నేను ఒక్కసారి చెబితే వందసార్లు చెప్పినట్టు' అనే డైలాగు, శివాజీ చిత్రంలో 'నాన్నా పందులే గుంపుగా వస్తాయి, సింహం సింగిల్‌గా వస్తుంది' డైలాగు నేటికీ ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్ర వేశాయి. బాషా చిత్రం ప్రేక్షకులకు ఆయన మరింత చేరువ చేసింది. అదే సంవత్సరంలో తన మిత్రుడైన మోహన్‌బాబుకు, పెదరాయుడు సినిమాకు హక్కులు తీసుకోవడంలో సహాయం చేసి ఆ సినిమాలో అతిథి పాత్రను కూడా పోషించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో రజనీకాంత్‌కు అనేకమంది మిత్రులు ఉన్నప్పటికీ మోహన్‌బాబుతో ఎక్కువ స్నేహ సంబంధాలు ఉన్నాయి. 1995లోనే మలయాళం సినిమా తెన్మవిన్ కొంబత్తును కె. ఎస్. రవికుమార్ దర్శకత్వంలో కె.బాలచందర్ నిర్మాతగా తమిళం, తెలుగు భాషల్లో ముత్తు పేరుతో నిర్మించారు. ఈ సినిమా కూడా వ్యాపారాత్మకంగా మంచి విజయం సాధించింది. ఇది జపనీస్ భాషలో అనువాదమైన తొలి తమిళ చిత్రంగా రికార్డుల్లోకి ఎక్కింది. నాటి నుండి నేటి వరకు జపాన్‌లో రజనీకాంత్‌కు అభిమానులు పెరిగిపోయారు. రజనీకాంత్‌కు రాఘవేంద్రస్వామి అంటే అమితమైన భక్తి. ఆ కారణంగా ఆ పాత్రలో కూడా నటించారు. అనేక పర్యాయాలు హిమాలయాలకు వెళ్ళి అక్కడ ఒక బాబాను చాలాసార్లు దర్శించుకున్నారు.

## విరామ తరువాత

కొంత కాలం విరామం తర్వాత 2002 లో రజనీకాంత్ బాబా అనే చిత్రంలో నటించారు. ఈ సినిమాకు స్క్రీన్ ప్లే కూడా ఆయనే రాశారు. అభిమానుల ఉత్సాహంతో విపరీతమైన ప్రచారం మధ్య ఈ చిత్రం విడుదలైంది. ఒక గ్యాంగ్‌స్టర్ తన పద్ధతిని మార్చుకుని రాజకీయ విప్లవం సాధించడం ఈ చిత్ర నేపథ్యం. కానీ ఇది మార్కెట్ అంచనాలు అందుకోలేక చతికిల పడి డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలు మిగిల్చింది. నష్టపోయిన వారికి రజనీకాంత్ స్వయంగా సొమ్ము చెల్లించారు. పి.ఎం.కె అధ్యక్షుడు రాందాస్ ఈ సినిమాతో రజనీకాంత్ బీడీలు కాల్చడం వంటి దురలవాట్లతో తమిళ యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు. ఆ పార్టీ కార్యకర్తలు సినిమా ప్రదర్శిస్తున్న కొన్ని థియేటర్ల పై దాడి చేసి ఫిల్ములను తగులబెట్టారు. మళ్ళీ రెండేళ్ల విరామం తర్వాత మలయాళం సినిమా అయిన మణిచిత్రతాలుకు పునర్నిర్మాణం అయిన చంద్రముఖి సినిమాలో పి.వాసు దర్శకత్వంలో నటించడానికి అంగీకరించారు. ఇది బాక్సాఫీసు వద్ద మంచి విజయం సాధించడమే కాక 2007లో అత్యధిక కాలం నడిచిన తమిళ సినిమాగా రికార్డుల్లోకి ఎక్కింది. ఇది టర్కిష్, జర్మన్ భాషల్లోకి కూడా అనువాదం అయింది. తర్వాత శంకర్ దర్శకత్వంలో ఎ.వి.ఎం ప్రొడక్షన్స్ వారి నిర్మాణంలో శివాజీ సినిమాలో నటించారు. రెండు సంవత్సరాల పాటు చిత్రీకరణ జరుపుకున్న ఈ సినిమా 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోనూ, దక్షిణాఫ్రికాలోనూ 'టాప్-టెన్ బెస్ట్ ఫిల్మ్స్' జాబితాకి ఎక్కిన తొలి తమిళ సినిమాగా పేరుతెచ్చుకుంది. ఈ సినిమాకి రజనీకాంత్ 27 కోట్ల రూపాయల పారితోషికాన్ని అందుకున్నారు. ఇది అతని కెరీర్‌లోనే అత్యధిక పారితోషికం. 2007 లో వచ్చిన శివాజీ చిత్రం వందకోట్ల క్లబ్ లో చేరిన మూడో సినిమాగా పేరు గాంచింది. 2010 లో వచ్చిన రోబో, 2018 లో వచ్చిన 2.0 సినిమాల్లో ఆయన శాస్త్రవేత్తగా, రోబోగా ద్విపాత్రాభినయం చేశారు. ఈ రెండు సినిమాలు అత్యంత ఖరీదైన సినిమాలుగా పేరు తెచ్చుకున్నాయి.

తమిళ సినిమా చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన నటుల్లో రజనీకాంత్ ఒకరు. 2014లో తన మొదటి అధికారిక ట్విట్టర్ ఖాతాను తెరిచిన తర్వాత రజనీకాంత్ 24 గంటల్లోనే 2,10,000 మంది ఫాలోవర్లను అందుకున్నారు, ఎకనామిక్ టైమ్స్ ప్రకారం సోషల్ మీడియా రీసెర్చ్ సంస్థలు ఏ భారతీయ సెలబ్రిటీకి అంత వేగంగా పెరగలేదని పేర్కొన్నాయి. రజనీకాంత్‌ను భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరిగా పరిగణిస్తారు. అతని జనాదరణకు సంభాషణలను పలికే ప్రత్యేకమైన శైలి, అందరినీ ఆకట్టుకునే స్టైల్, నటనలో విలక్షణ ధోరణులతో పాటు, రాజకీయ ప్రకటనలు, దాతృత్వం కూడా కారణమని చెబుతారు. ఇంకా నిజ జీవితంలో నిరాడంబరతను కొనసాగిస్తూనే ఆయన అనేక చిత్రాలలో తన జీవితంలో కంటే పెద్దగా సూపర్‌హీరోగా కనిపించడం, తెరమీద కనబర్చే అనూహ్యమైన విన్యాసాలు, ఆకర్షణీయమైన వ్యక్తీకరణలు ఇత్యాదివి కూడా కారణమే. రజనీకాంత్ దాదాపు తన ప్రతి చిత్రంలోనూ అసమానమైన శైలిలో పంచ్‌లైన్‌లను విసురుతారు. ఇవి ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంటాయి. రజనీకాంత్ నటించిన అపూర్వ రాగంగళ్, అంతులేని కథ, క్షణం క్షణం భయం భయం, దళపతి, బాషా, ముత్తు, అరుణాచలం, ఘరానా కూలి, నరసింహ, బాబా, చంద్రముఖి, శివాజీ, రోబో, పేట, 2.0, జైలర్, వేట్టైయాన్, కూలి ఇత్యాది అనేక చిత్రాలు ప్రేక్షక హృదయాలలో చెరగని ముద్ర వేశాయి. రజనీకాంత్ ప్రధానంగా తమిళ చిత్రాల్లో నటిస్తారు. అక్కడ ఆయన్ను సూపర్ స్టార్, తలైవర్, స్టార్ కింగ్ అని అభిమానంతో పిలుచుకునే స్థాయికి చేర్చాయి. భారతీయ చలనచిత్ర చరిత్రలో అత్యంత ప్రాచుర్యం కలిగిన, విజయవంతమైన దక్షిణాది నటుడిగా గుర్తింపు పొందారు. చిత్రాల్లో ఆయన పలికే సంభాషణలూ, ప్రత్యేకమైన శైలి దక్షిణాది ప్రేక్షకుల్లో ఆయనకు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించి పెట్టాయి. సుమారు యాభై సంవత్సరాలకు పైగా సాగుతున్న ఆయన ప్రస్థానంలో అన్ని భాషల్లో కలిపి 160 కి పైగా చిత్రాల్లో నటించారు.



## వ్యక్తిగత జీవితం

బెంగుళూరులో బస్ కండక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో రజనీకాంత్‌కి నిర్మల అనే వైద్య విద్యార్థినితో పరిచయం ఏర్పడింది. అతను ఒక రంగస్థల నాటకంలో ప్రదర్శన ఇవ్వడం చూసి, నటనా వృత్తిని కొనసాగించమని ప్రోత్సహించింది. అతని తరపున తెలియకుండా అడయార్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కి ఒక దరఖాస్తు పంపింది. అతను ఆఫర్‌ను స్వీకరించి తన నటనా జీవితాన్ని కొనసాగించినప్పటికీ, రజనీకాంత్ అప్పటి నుండి ఆమెతో సంబంధాలు కోల్పోయారు.

కుటుంబం

రజనీకాంత్ లతా రంగాచారిని వివాహం చేసుకున్నారు. ఆమె యతిరాజ్ కాలేజ్ ఫర్ ఉమెన్ విద్యార్థిని. ఒకసారి ఆమె తన కళాశాల మ్యాగజైన్ కోసం రజనీకాంత్‌ను ఇంటర్వ్యూ చేశారు. వీరి వివాహం 1981 ఫిబ్రవరి 26 న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగింది. ఈ దంపతులకు ఐశ్వర్య రజనీకాంత్, సౌందర్య రజనీకాంత్ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రజనీ భార్య లత 'ది ఆశ్రమ్' పేరుతో పాఠశాలను నడుపుతున్నారు. ఐశ్వర్య 2004 నవంబరు 18న నటుడు ధనుష్‌ను వివాహం చేసుకున్నారు. వారికి యాత్ర, లింగ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. ధనుష్, ఐశ్వర్య తమ 18 సంవత్సరాల వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ విడిపోవాలని చెన్నైలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టుకు వెళ్ళగా విడాకులు మంజూరు అయ్యాయి. అయితే పిల్లల్ని వారిద్దరూ చూసుకుంటున్నట్టు తెలుస్తుంది.

రజనీ చిన్న కుమార్తె సౌందర్య, తమిళ చిత్ర పరిశ్రమలో దర్శకురాలిగా,





నిర్మాతగా, గ్రాఫిక్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఆమె 2010 సెప్టెంబరు 3న చెన్నైకు చెందిన పారిశ్రామికవేత్త అశ్విన్ రామ్‌కుమార్‌ను వివాహం చేసుకున్నారు. వారికి వేద్ కృష్ణ అనే కుమారుడు ఉన్నాడు. వీరు 2016 సెప్టెంబరులో విభేదాల కారణంగా పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సౌందర్య వెల్లడించారు. 2017 జూలైలో ఈ జంట అధికారికంగా విడాకులు తీసుకున్నారు. తర్వాత ఆమె 2019 ఫిబ్రవరి 11న చెన్నైలోని లీలా ప్యాలెస్‌లో నటుడు, వ్యాపారవేత్త అయిన విశాగణ్ వనంగముడిని వివాహం చేసుకున్నారు. విశాగణ్ వంగమూడి వంజగర్ ఉల్గమ్ చిత్రంలో హీరోగా నటించారు. చెన్నైలోని ప్రముఖ ఫార్మాసూటికల్ కంపెనీకి ఆయన యజమాని.

## రాజకీయ జీవితం

రజనీ రాజకీయాలలోకి వస్తారనే విషయం చాలా కాలంగా ఊహాగానాలతో నిండి ఉంది. ఆయన 1990ల నుండి రాజకీయాల్లోకి వస్తారనే వార్తలు ఉన్నప్పటికీ 2020 డిసెంబర్ 31న మాత్రమే పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. అయితే అనారోగ్య కారణాల వల్ల 2021 జనవరిలో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. కానీ 'ఆధ్యాత్మిక రాజకీయాలు' చేయాలనే తన ఆకాంక్షను మాత్రం వ్యక్తం చేశారు. ఆయన రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనకపోయినా, తమిళనాడు రాజకీయాలపై తనదైన ప్రభావం చూపించారు. అభిమానులు ఆయన రాక కోసం చాలా కాలం ఎదురుచూశారు. ప్రస్తుతం ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## వ్యాఖ్యలు-వివాదాలు

2002లో తమిళనాడుకు కావేరీ నది నీటిని విడుదల చేయకూడదనే కర్ణాటక ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ రజనీకాంత్ ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టాడు. భారతీయ నదులను అనుసంధానం చేసే ప్రణాళికకు ఒక కోటి రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అతను ప్రాజెక్ట్ కోసం మద్దతునిచ్చేం దుకు అప్పటి భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని, పలువురు నిపుణు లను కలిశారు. ఆయన చేసిన నిరాహారదీక్షతో తమిళ సినిమా నటుల నడిగర్ సంఘంతో సంబంధం లేదు. వారు ప్రత్యేకంగా సంఘీభావ నిరసనను నిర్వ హించారు. ఆ సందర్భంలో చలనచిత్ర దర్శకుడు భారతీరాజా రజనీకాంత్‌పై విరుచుకుపడ్డారు. రజనీకాంత్ చలనచిత్ర పరిశ్రమను విభజించారని భారతీ రాజా ఆరోపించారు. 2008లో హొగెనక్కల్ జలపాతం నీటి వివాదంపై కర్ణా టక వైఖరికి వ్యతిరేకంగా నడిగర్ సంఘం నిర్వహించిన నిరాహారదీక్షలో రజనీకాంత్ పాల్గొని కర్ణాటకలోని రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ప్రసం గించారు. ఇందువల్ల రజనీకాంత్, ఆయన నటించిన కుసేలన్ (2008)పై నిషేధాన్ని ప్రకటించడానికి దారితీసింది. టీవీ9 కన్నడలో రజనీకాంత్ కని పించి తన ప్రసంగానికి క్షమాపణలు చెప్పడంతో నిషేధం ఎత్తివేయడం జరి గింది. అనంతరం నిషేధాన్ని ఎత్తివేసి రాష్ట్రంలో సినిమా విడుదలకు అనుమ తించినందుకు కర్ణాటక ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 2010లో తమిళ సినీ ప్రముఖులను రాజకీయ వ్యవహారాల్లో బలవంతంగా చేర్చుకోవడాన్ని ఖండించిన తోటి నటుడు అజిత్ కుమార్‌కు రజనీకాంత్ మద్దతు ఇవ్వడం వివాదంగా మారింది. 2018 మేలో తూత్తుకుడి ఊచకోత సమయంలో పోలీసు చర్యను సమర్థించిన తర్వాత రజనీకాంత్ ప్రతికూల విమర్శలు, ప్రతిస్పందనలను అందుకున్నారు. ఒక సందర్భంలో పెరియార్ రామస్వామి విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రజని విమర్శలు గురయ్యారు. ఒక సందర్భంలో జయలలితతో వివాదాలు వచ్చాయి. ఇలా అనేక సందర్భాలలో రజనీకాంత్ వివాదాల్లో చిక్కుకుని విమర్శలకు లోనయ్యారు.





## పురస్కారాలు

రజినీకాంత్ తాను నటించిన అనేక చిత్రాలకు పురస్కా రాలు అందుకున్నారు. వీటి లో ఎక్కువ భాగం తమిళ చిత్రాలకే పురస్కారాలు వచ్చాయి. 1984లో నల్ల వనుకు నల్లవాన్ అనే తమిళ సినిమాకుగాను మొదటి సారిగా ఉత్తమ తమిళ నటు డిగా ఫిల్మ్ ఫేర్ పురస్కారం అందుకున్నారు. ఇప్పటి దాకా ఆయన అందు కున్న ఏకైన ఫిల్మ్ ఫేర్ పురస్కారం కూడా అదే. తర్వాత శివాజీ (2007), రోబో (2010) సినిమాలకు కూడా ఫిల్మ్ ఫేర్ నామి నేషన్లకు ఎంపి కయ్యారు. 2014 నాటికి రజనీకాంత్ ఆరుసార్లు తమిళనాడు ప్రభుత్వ సినిమా పురస్కారాలు అం దుకున్నారు. ఇంకా పలు మార్లు సినిమా ఎక్స్‌ప్రెస్ పురస్కారాలు, అభిమానుల తరపున సినిమాల్లో, బయట ఆయన చేసిన సేవ లకు కూడా పలు పురస్కా రాలు అందుకున్నారు. రజ నీకాంత్ తమిళనాడు ప్రభు త్వం నుంచి 1984లో కలైమామణి, 1989లో ఎం.జి.ఆర్ పురస్కారాన్ని అందుకున్నారు. 1995లో దక్షిణ భారత నటీనటుల సంఘం తరపున కలైచెల్వం పురస్కారాన్ని అందుకు న్నారు. చలనచిత్ర రంగా నికి ఆయన సేవలకు గాను భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మభూషణ్ పురస్కారాన్నీ, 2016లో పద్మవిభూషణ్ పురస్కారాన్నీ బహుకరించింది. 2019 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును పొందారు. జాతీయ పురస్కా రాలతో పాటు, ఏడు సార్లు తమిళనాడు చలన చిత్ర పురస్కారాలు, ఒక నంది పురస్కారం, ఒక ఫిల్మ్‌ఫేర్ పురస్కారం, ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్టీఆర్ పురస్కారంతో పాటు ఇంకా ఎన్నో అవార్డులు అందుకున్నారు.

- షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.
చరవాణి:
9949429827

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025 




కామెడీ, యూత్ ఫుల్ ఎంటర్టైన్స్, హారర్, యాక్షన్ ఎంటర్టైన్స్ వరకూ ఈ వారం 8 సినిమాలు థియేటర్లలోకి రానున్నాయి. ఓటీటీల్లోనూ మూవీస్/వెబ& సిరీస్లు అందుబాటులోకి రానున్నాయి.

ఇయర్ ఎండింగ్లో మూవీ లవర్స్కు ఫుల్ వినోదాల విందు అందనుంది. డిసెంబర్ రెండో వారంలో ఏకంగా 8 సినిమాలు థియేటర్లలో సందడి చేయబోతున్నాయి. యూత్ ఫుల్ ఎంటర్టైన్స్ నుంచి హారర్ థ్రిల్లర్, బయోపిక్స్ వరకూ ఇందులో ఉన్నాయి. దీంతో పాటే ఓటీటీల్లో మూవీస్, వెబ& సిరీస్లూడా స్ట్రీమింగ్ కానున్నాయి. మరి ఆ లిస్ట్ ఓసారి చూస్తే...



సుమ కొడుకు మూవీ మోగ్లీ
ఫేమస్ యాంకర్ సుమ కొడుకు రోషన్ కనకాల కొడుకు సరికొత్త లవ్ ఎంటర్టై ః మోగ్లీః ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఃకలర్ ఫోటోః ఫేం సందీప్ రాజ్ మూవీకి దర్శకత్వం వహించగా... సాక్షి మడోల్కర్ హీరోయిన్గా నటించారు. వైవా హర్ష కీలక పాత్ర పోషించాడు. తాను ప్రేమించిన అమ్మాయి కోసం ఓ యువకుడు చేసిన పోరాటమే ఃమోగ్లీః అని తెలుస్తోంది.

కార్తీ అన్నగారు వస్తారు
తమిళ స్టార్ కార్తేటెస్ట్ యాక్షన్ ఎంటర్టై ఃవా వాతియార్ః తెలుగులో ఃఅన్నగారు వస్తారుః పేరుతో రిలీజ్ చేస్తున్నారు. నలన్ కుమార స్వామి దర్శకత్వం వహిస్తుండగా... బఅఽవటఱఅవఽతి శెట్టీరోయిన్గా నటించారు. కార్తోలీస్ ఆఫీసర్గా కనిపించనుండగా... హీరోయిన్ ఆత్మలతో మాట్లాడే పాత్రలో కనిపించనున్నట్లైలుస్తోంది. ఈ నెల 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

హారర్ థ్రిల్లర్ ఈషా
అఖిల్ రాజ్, త్రిగుణ్, హెబ్బా పటేల్ కీలక పాత్రలు పోషించిన రీసెంట్ హారర్ థ్రిల్లర్ ఃఈషాః. శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహించిన ఈ మూవీని దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి సంయుక్తంగా రిలీజ్ చేస్తుండగా... ఈ నెల 12న థియేటర్లలోకి రానుంది. హార్ట్ పేషెంట్స్, ధైర౦ం లేని వారు ఈ మూవీ చూడకపోవడమే మంచిదని బన్నీ వాస్ తెలిపారు.

ఘంటసాలః బయోపిక్
లెజెండరీ సింగర్ ఘంటసాల జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ ఃఘంటసాలః. బఅఽవ-టఱఅవఽష్ణ చైతన౦ ఘంటసాల పాత్రలో నటించగా... బఅఽవటఱఅవఽదుల, సుమన్, సాయికిరణ్ కీలకపాత్రలు పోషించారు. ఈ మూవీ కూడా శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు రానుంది.

నా తెలుగోడు
హరినాథ్ పొలిచర్ల హీరోగా స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందించిన సందేశాత్మక చిత్రం ఃనా తెలుగోడుః. తనికెళ్ల భరణి, రఘుబాబు, జరీనా వహాబ&, రోనీ కౌలా, నైరా పాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 12న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది.

సస్పెన్స్ థ్రిల్లర్ ఃమిస్ టీరియస్
రోహిత్ సహాని, అబిద్ భూషణ్, రియా కపూర్, మేఘనా రాజ్ పుత్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ సస్పెన్స్ థ్రిల్లర్ ఃమిస్ టీరియస్ః. ఈ నెల 12న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

యూత్ ఎంటర్టై ఃఇట్స్ ఓకే గురు
సాయి చరణ్, ఉషశ్రీ జంటగా నటించిన లేటెస్ట్ యూత్ ఫుల్ ఎంటర్టై ఃఇట్స్ ఓకే గురుః. క్రిరసాద్ నిర్మించిన ఈ మూవీ ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఓటీటీ మూవీస్/వెబ& సిరీస్ల లిస్ట్





అమెజాన్ ప్రైమ్ వీడియో - మెర్వ్ (డిసెంబర్ 10), టెల్ మి సాఫ్టీ (డిసెంబర్ 12)
నెట్ ఫ్లిక్స్ - గుడ్ బై జూన్ (డిసెంబర్ 12), వేక్ అప్ డెడ్ మా౦న్ (మూవీ - డిసెంబర్ 12), సింగిల్ పాపా (హిందీ వెబ& సిరీస్ - డిసెంబర్ 12), మా౦న్ వర్సెస్ బేబీ (వెబ& సిరీస్ - డిసెంబర్ 11)
ఆహా - 3 రోజెస్ (తెలుగు సిరీస్ - డిసెంబర్ 12)
జీ5 - సాలీ మొహబ్బత్ (డిసెంబర్ 12)
జియో హాట్ స్టార్ - సూపర్ మా౦న్ (మూవీ డిసెంబర్ 11)

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర





దీపికా పిల్లీ

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025
7




# బర్త్‌డే స్పెషల్











రజనీకాంత్ అన్న సత్యనారాయణ రావు గైక్వాడ్ గుండెపోటుకు గురయ్యారు. బెంగళూరు, ఎలక్ట్రానిక్ సిటీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అన్నను చూడ్డానికి రజనీకాంత్ ఆస్పత్రికి వెళ్లారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ **1950** సంవత్సరం డిసెంబర్ **12**వ తేదీన బెంగళూర్‌లో జన్మించారు. అసలు పేరు శివాజీరావ్ గైక్వాడ్. రజనీ సినీ పరిశ్రమకి వచ్చి కూడా ఈ ఏడాదితో **36** ఏళ్లు పూర్తయ్యింది. రజనీకాంత్ దక్షన భారత సిని నటుడు ప్రేక్షక అభిమానులు ప్రేమగా సుపర్ స్టార్ గా పిలుచుకుంటారు. రజనీకాంత్ భారత దేశం లోనే ప్రజాదరన ఉన్న సిని నటుడు అందుకు కారణం ఇతని నడక మరియు డైలాగ్ డెలివరి ప్రతేకంగా ఉంటుంది. సామజిక స్పృహ కలిగిన సినిమాను నిర్మించి జాతీయ అవార్డు ను సొంతం చేసుకున్నారు అలాగే భారత సినిమా అత్యన్నత అవార్డు పద్మ భుషన్ పొందాడు. అలాగె రజినికాంత్ రచయిత, నిర్మాత మరియు గాయకుడుగా చేశాడు.

రజనికాంత్ పుట్టింది కర్ణాటక రాష్టాం లో మరియు పెరిగింది నచికుప్పమ్ గ్రామం, క్రిష్ణగిరి జిల్లా తమిళనాడు. జిజబాయి మరియు రామొజి రావు కి నాలుగొవ సంతానం రజినికాంత్, తండ్రి కానిస్టెబుల్ రజనికాంత్ తన తల్లిని ఎనిమిది సంవత్సరాల వయస్సు లోనె కోల్పోయాడు. రజినికాంత్ తన పాఠశాల చదువు అచార్య పాఠశాల భన్నారగట్టా, బెంగళూరు లో పూర్తిచేడు.

రజనికాంత్ తన చిన్న వయస్సు లో చాలా కష్టాలు అనుభవించాడు ఎందుకంటే కుటుంబా ఆదాయం తక్కువ, తన మాతృ భాష మారతి కాని ఇంతవరుకు ఆ భాషలొ నటించలేదు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025




తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా..? ఇండస్ట్రీలో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది ఆమె.. అందంలో అప్సరస.. కానీ తెలుగులో చేసిన సినిమాలు మాత్రం రెండు సినిమాలే ఒకటి డిజాస్టర్, మరో సినిమా భారీ హిట్. ఆమె ఎవరో కాదు దిశా పటాని. ఈ హాట్ బ్యూటీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ బాలీవుడ్ భామ తెలుగులో లోఫర్ అనే సినిమాతో పరిచయం అయ్యింది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత బాలీవుడ్ కు చెక్కేసింది అక్కడ వరుసగా సినిమాలు చేసింది ఈ బ్యూటీ.. కానీ ఆ సినిమాలు అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ప్రభాస్ హీరోగా నటించిన కల్కి సినిమాలోనూ నటించింది ఈ చిన్నది.



రాయ్‌లక్ష్మీ ప్రధాన పాత్ర పోషించిన చిత్రం ‘జనతాబార్’. రోచి మూవీస్ పతాకంపై రమణ మొగిలి స్వీయ దర్శకత్వంలో అశ్వర్థ నారాయణ సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరికి చేరుకున్నాయి. ఈ నెల 28న ఆ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. దర్శక, నిర్మాత రమణ మొగలి మాట్లాడుతూ ‘స్పోర్ట్స్‌ను కెరీర్‌గా ఎంచుకున్న మహిళలపై ఆ స్పోర్ట్స్ విభాగం ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హెరాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ ఇది. మహిళా ప్రాధాన్యం గల ఈ చిత్రంలో లక్ష్మీ రాయ్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారు. పూర్తి కమర్షియల్ అంశాలతో పాటు సమాజానికి మంచి సందేశం ఇస్తూ, మహిళల్లో చైతన్యం నింపేలా ఈ సినిమా ఉంటుంది. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ఈ చిత్రంలో ఎంతో కీలక పాత్రను పోషించాడు. రాయ్‌లక్ష్మీ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం జనతాబార్. రాయ్‌లక్ష్మీ కెరీర్‌లోనే ఇదొక డిఫరెంట్ చిత్రం. ఆమె పాత్ర చిత్రానికి హైలైట్‌గా వుంటుంది. బాలీవుడ్ నటుడు శక్తికపూర్ ని ఈ చిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమకి పరిచయం చేయడం గర్వంగా ఉందని అన్నారు. స్పోర్ట్స్‌ను కెరీర్‌గా ఎంచుకున్న మహిళలపై ఆ స్పోర్ట్స్ ఉన్నతాధికారులు తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేస్తున్న సెక్సువల్ హారాస్‌మెంట్‌కు చరమగీతం పాడటానికి పోరాడిన ఓ మహిళ కథ ఆధారంగా కమర్షియల్ అంశాలతో రూపొందుతున్న సినిమా ఇది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025




యువ కథానాయిక కృతి శెట్టి ఇటీవల ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెన్నులో వణుకు పుట్టించే అనుభవాన్ని పంచుకున్నారు. సినిమా షూటింగ్‌కు ఒక్క రోజు ముందు హోటల్ రూమ్‌లో తనకూ, తన అమ్మకూ ఆత్మలాంటి ఆకారం కనిపించిందని పేర్కొన్నారు. ఈ సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ‘ఉప్పెన’ చిత్రంతో ఒక్కసారిగా స్టార్‌డమ్ అందుకున్న కృతి శెట్టి, తరువాత వరుస సినిమాల్లో నటించినప్పటికీ పెద్ద విజయాలు అందుకోలేకపోయింది. దీంతో తమిళం, మలయాళం రంగాల్లో అవకాశాలపై దృష్టి పెట్టిన ఆమె ప్రస్తుతం కార్తీ హీరోగా నటించిన వా వాతియర్ (తెలుగులో ‘అన్నగారు వస్తారు’) మూవీ ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.

ఈ క్రమంలో కృతి మాట్లాడుతూ.. అన్నగారు వస్తారు షూటింగ్‌కు ఒక రోజు ముందు నేను, మా అమ్మ హోటల్‌లో ఉండగా ఆత్మ లాంటి ఆకారం కనిపించిందని చెప్పింది. వెంటనే లైట్ ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో ఆ ఆకారం మాయమైందని చెప్పింది. తుళు సంస్కృతికి చెందినవారమైన తమ ఇంట్లో పూర్వీకులను దైవంలా పూజించే సంప్రదాయం ఉందని, ఇలాంటి అతీత శక్తులపై విశ్వాసం ఎప్పటినుంచో ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటనతో తన విశ్వాసం మరింత పెరిగిందని చెప్పారు. ‘అన్నగారు వస్తారు’ సినిమాలో కృతిశెట్టి పాత్ర ఆత్మలతో మాట్లాడే పాత్రగా ఉండటం వల్ల ఆమె ఈ అనుభవాన్ని ప్రమోషన్ కోసమే చెప్పిందా? లేక నిజంగానే ఆత్మను చూసిందా? అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు.

త్వరలోనే సినిమా విడుదల కానుండటంతో కృతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.సినిమా ప్రమోషన్ కోసం సృష్టించిన హైపా,లేక నిజంగా అనుభవించిన ఘటననా? అనేది మాత్రం రాబోయే రోజుల్లో తెలియనుంది. కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న కృతి శెట్టికి ఈ చిత్రం మంచి విజయం దక్కాలని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన కొత్త హీరోయిన్లలో రాశి సింగ్ ఒకరు. సుహాస్ ప్రసన్నవదనం చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మెప్పించింది రాశి. అంతకుముందు భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రంలో నటించి అందంతో కట్టేసింది. ఇక సోషల్ మీడియాలో అయితే రాశి ట్రీటు మాములుగా ఉండదు. భూతద్దం భాస్కర్ నారాయణః సినిమాతో తెలుగు ఆడియన్స్‌ని పలకరించింది రాశి సింగ్. తర్వాత సుహాస్‌తో ప్రసన్నవదనం అనే చిత్రంలో నటించింది. తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్‌లో మైండ్ బ్లాక్ అయ్యేటోలు వదిలింది రాశి. ఈ ఫొటోల్లో చివరి ఫొటో నా ఫేవరెట్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఆ ఫొటో మాములుగా లేదు కేక అంటూ కామెంట్లు పెడుతున్నారు ఫ్యాన్స్. 2019లో జెమ్ సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన రాశి, ఆది సాయికుమార్‌తో శశి చిత్రంతో గుర్తొందిండి. ఆమె పోస్టర్, ప్రేమ్ కుమార్, భూతద్దం భాస్కర్ నారాయణ, ప్రసన్నవదనం వంటి సినిమాల్లో పాపం పసివాడు వెబ్‌సరీస్‌లో కనిపించింది. ప్రస్తుతం ఆమె శివ కందుకూరితో భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రంలో నటిస్తోంది. రాశి సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. టాలీవుడ్కి ఇటీవల ఎంట్రీ ఇచ్చిన కొత్త హీరోయిన్లలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. రాశి సింగ్ మొట్టమొదట జెమిని సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. అయితే ఈ ముద్దుగుమ్మ చిన్నప్పటి నుండి సీరియల్స్ చూసి యాక్టర్ కావాలని ఆసక్తి కలిగిందట. ఈ ముద్దుగుమ్మ 14 ఏళ్ల వయసులో ఓ కమర్షియల్ యాడ్‌లో నటించింది ఈ ముద్దుగుమ్మ మొదటిలో ఎయిర్ హోస్ట్‌గా కెరీర్‌ను ప్రారంభించింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ నటన మీద ఉన్న మక్కో చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది రాశి సింగ్.



చాలామంది హీరోయిన్స్ ఇండస్ట్రీలో తమకంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకోవడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. కొంతమంది ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ఫాలోవర్స్‌ను పెంచుకునే ప్రయత్నం చేస్తే.. మరి కొంతమంది మొదట హీరోయిన్‌గా చేసి ఆ తర్వాత అవకాశాలు లేక ఇండస్ట్రీకి దూరమై.. మళ్లీ తమ ఉనికిని చాటుకోవడానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. అందులో గ్లామర్ వలకబోస్తూ అభిమానులకు నిద్ర లేకుండా చేస్తున్నారు.

ఇంకొంతమంది భిన్నవిభిన్నమైన ఫోజులతో యువతకు గిలిగింతలు పెడుతున్నప్పవచ్చు. ఈ క్రమంలోనే తెలుగు సినీ ఇండస్ట్రీలోకి 2014లో వచ్చిన రన్ రాజా రన్ అనే సినిమాతో అడుగుపెట్టి.. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో హీరోగా శర్వానంద్ నటించగా.. అడివిశేష్, కోటా శ్రీనివాసరావు, సంపత్ రాజ్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. యు వి క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహించారు. మంచి విజయం అందుకోవడంతో శర్వానంద్ బ్యూటీగా మంచి పేరు సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈమె ఎవరో కాదు సీరత్ కపూర్. 1993 ఏప్రిల్ 3వ తేదీన వినీత్ కపూర్, నీనా సిహోతా కపూర్ జంటకు ముంబైలో జన్మించింది.. తండ్రి యజమాని కాగా తల్లి ఎయిర్ ఇండియాలో ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసింది.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025



రామ్ పోతినేని నటించిన ఆంధ్ర్ తాలూకా మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద రాణించలేకపోతోంది. మొదటి మూడు రోజుల్లో రూ.10 కోట్ల షేర్ కూడా రాకపోవడం గమనార్హం. ఓవర్సీస్‌లో కూడా వసూళ్లు అంచనాలకు తగ్గట్లుగా లేవు. ఇదే సమయంలో భాగ్యశ్రీబోర్సే పెట్టిందని భావించిన ఒక నకిలీ ట్వీట్ వైరల్ అయింది. టిఎఫ్ఐ ఫెయిల్ అంటూ వేసిన ఆ ట్వీట్ తర్వాత సోషల్ మీడియాలో ప్రేక్షకులే ఫెయిల్ అయ్యారా? అనే చర్చ మొదలైంది. ఓటీటీలోకి వచ్చాక ఈ సినిమాను థియేటర్లలో ఎందుకు మిస్ చేశామా అని ఫీల్ అవుతారంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, అందాల భామ బాగ్యశ్రీబోర్సే జంటగా నటించిన ఆంధ్ర్ తాలూకా  భారీ అంచనాల నడుమ విడుదలై కథ, భావోద్వేగాలు, ఫీల్-గుడ్ ట్రీట్‌మెంట్‌తో ప్రేక్షకుల నుండి పాజిటివ్ రిస్పాన్స్‌ను అందుకుంది. చాలా కాలం తర్వాత రామ్ కెరీర్‌లో ఇంత మంచి కథా చిత్రం వచ్చిం దన్న అభిప్రాయాలే ఎక్కువగా వినిపించాయి. అయితే ఈ రెస్పాన్స్ బాక్సాఫీస్ వరకు కొనసాగకపోవడం సినిమాకు మైనస్ అయింది. ట్రేడ్ రిపోర్ట్‌స్ ప్రకారం, మొదటి మూడు రోజులు కలిసి కూడా రూ.10 కోట్ల షేర్ రాకపోవడం గమనార్హం. రామ్ వరుస ఫ్లాప్‌ల ప్రభావమా లేక ప్రేక్షకులకు ఈ జానర్ ఆసక్తిగా అనిపించడం లేదో... మొత్తానికి ఆంధ్ర్ తాలూకా ఆశించిన స్థాయిలో రన్ కావడం లేదు.

టాలీవుడ్‌లో సాధారణంగా ఫ్యామిలీ-డ్రామా జానర్ సినిమాలు ఓవర్సీ స్‌లో బాగా ఆడతాయి. ఐతే ఈసారి ఆ మ్యాజిక్ కూడా జరగలేదు. రామ్ కెరీర్‌లో మొట్టమొదటిసారి నార్త్ అమెరికాలో 1 మిలియన్ గ్రాస్ వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావించినా అక్కడ కూడా సినిమా పెద్దగా పికప్ కాలేదు. ఈ మూవీ బ్రేక్ ఈవెన్ మార్క్‌కి చేరాలంటే రూ.23 కోట్ల షేర్ అవసరం. కానీ ప్రస్తుత రన్‌ను చూస్తే అది కష్టమేనని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇంతలో సోషల్ మీడియాలో ఒక ట్వీట్ వైరల్ అయింది. ఆంధ్ర్ విషయంలో టాలీవుడ్ ఫెయిల్ అయింది అన్నట్లుగా భాగ్యశ్రీబోర్సే చేసిన ట్వీట్ కాంట్రవర్సీగా మారింది ఆంధ్ర్ తాలూకా సినిమా బాగుందన్నారు కానీ కలెక్షన్లు మాత్రం నిరాశపరి చాయి. టాలీవుడ్ ఫెయిల్ అయ్యింది. అన్న భావంతో వచ్చిన ఆ పోస్ట్‌ను చాలామంది హీరోయిన్ భాగ్యశ్రీబోర్సే పెట్టిందని భావించారు. సినిమా బాగుందని అందరూ పొగిడితే కలక్షన్లు ఎందుకు రావట్లేదని, అందుకే ఆమె అసంతృప్తి వ్యక్తం చేసిందని సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025


లవ్ ఫెయిల్యూర్ మూవీతో టాలీవుడ్‌కి ఎంట్రీ వచ్చింది ఐశ్వర్య మీనన్ కేరళకు చెందిన ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియాలో యాకివ్‌గా ఉంటుంది. తాజాగా నడుము అందాలు చూపిస్తున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. అఖిల్ భామ ఐశ్వర్య మీనన్ తన బోల్డ్ ఫొటోషూట్ తో నెటిజన్స్‌ను కటుకుంటోంది. చిన్నదాని అందాలకు కురాళ్లకు ఫిదా అవుతున్నారు. టాలీవుడ్ ఎప్పుడెప్పుడు గుర్తెచ్చుకుంటున? నటి ఐశ్వర్య మీనన్ పై భజే వాయు వేగం చిత్రో తెలుగు ప్రేక్షకుల మది? దోచింది. టాలీవుడ్‌లో ఎప్పుడెప్పుదే గుర్తెచ్చుకుంటున్న? నటి ఐశ్వర్య మీనన్ స్పఐ భజే వాయు వేగం చిత్రో తెలుగు ప్రేక్షకుల మదిని దోచింది. ఆమె టాలీవుడ్‌లో అది వరక? చేసిన చిత్రాలు పెద్దగా ఆడకపోవడంతో ఆఫర్స్ తగ్గాయి. దీంతో ఎలాగైనా అవకాశాలు తగ్గుకోవాలి వరుస ఫొటోషూట్స్ చేస్తూ నెటిజన్స్‌ను ఆకట్టుకుంటుంది.



సూర్య
www.suryaa.com
నేటి దినపత్రిక
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025




ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ క్యూట్ చిన్నారి టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ ఇమేజ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ ఒక్క సినిమాతోనే సెన్సెషన్ అయ్యింది. బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. డీజే టిల్లు బ్యూటీ నేహాశెట్టి తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలో మంటలు రేపుతోంది. ఈ పిక్స్ నెట్టింట ట్రెండింగ్‌గా మారాయి. ఈ మధ్య హీరోయిన్‌గా కంటే క్యామియో పాత్రలకే పరిమితమైంది నేహాశెట్టి. టెల్లు స్క్వేర్, డ్యూడ్ వంటి చిత్రాల్లో ఇలాంటి క్యారెక్టర్స్ చేసింది. గతేడాది ఈ ముద్దుగుమ్మ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' అనే చిత్రంలో ఫీమేల్ లీడ్ చేసింది. రీసెంట్‌గా వచ్చిన 'ఓజీ' సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో కూడా నర్తించింది నేహా. ఆకాశ్‌పూరీ నటించి 'మెహబూబా' సినిమాతో తెలుగులోకి అడుగుపెట్టిన ఈ చిన్నది అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. డీజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్ చిత్రాలతో టాప్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే భామ ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలను ఫ్యాన్స్ తో పంచుకుంటూ ఉంటుంది.



‘పరేషానురా...’ పాట కుర్రకారు గుండెల్లో పరేషాను చేసింది. ‘ధ్రువ’ సినిమాలోని ఆ పాటలో రకుల్ గ్లామర్ హైలైట్ అయ్యింది.

అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించగా 2024లో విడుదలైన ‘బడే మియా చోటీ మియా’ సినిమా విడుదల తర్వాత వాశు భగ్నానీ, జాకీ భగ్నానీ ఆధ్వర్యంలోని నిర్మాణ సంస్థ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. ఈ సంస్థపై రూ. 250 కోట్లకు పైగా అప్పులు, ముంబై ఆఫీసు అమ్మకం, సిబ్బంది తొలగింపు వంటి ప్రచారం వైరల్ అవుతోంది. కంపెనీ మూతపడిందనీ, దివాలీ తీసిందనీ వదంతులు కూడా బలంగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో జాకీ భగ్నానీ భార్య, హీరోయిన్ రకుల్‌ప్రీత్ సింగ్ మొదటిసారి నోరు విప్పింది. “ఇప్పుడు మనం క్లిక్‌బైట్ కల్చర్‌లో ఉన్నాం. సంచలన వార్తలు మాత్రమే నిజాలుగా చలామణీ అవుతున్నాయి. చాలా విషయాలు తప్పుగా రాశారు. కంపెనీ మూతపడలేదు. నేనేమీ చదవను కాబట్టి మొదట ఆ వార్తల గురించి నాకు తెలియలేదు కూడా. కుటుంబంలో నేను భాగం కాబట్టి అసలు నిజం ఏమిటనేది నాకు తెలుసు” అని స్పష్టం చేసింది రకుల్. రెండు మూడు సినిమాలు ఫ్లాప్ కావడంతో భారీ ఆర్థిక నష్టం వచ్చిందని, అది ప్రతి నిర్మాతకూ వచ్చే దశే అని ఆమె గుర్తు చేసింది. “అమితాబ్ బచ్చన్‌కు కూడా ఒకప్పుడు ఇలాంటి రోజులు వచ్చాయి. ఇది కేవలం ఒక దశ మాత్రమే. దాన్నుంచి కోలుకుంటాం” అని రకుల్ ధీమా వ్యక్తం చేసింది. పూజా ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పటికీ కొనసాగుతోందని, దివాలా తీయలేదనీ కుటుంబం, ఇండస్ట్రీ వర్గాలు ధృవీకరిస్తున్నాయి. ఈ సంక్షోభం నుంచి కోలుకుంటూ ఆ సంస్థ ముందుకు సాగుతున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే రకుల్ ప్రీత్ సింగ్ నవంబర్ 14, 2025న ‘దే దే ప్యార్ దే 2’తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు హీరోయిన్‌గా వచ్చి ఆకట్టుకుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025





ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు బ్రేక్ వస్తుందో చెప్పలేం. మొదటి సినిమాతో హిట్ కొట్టి తర్వాత ఒక్క హిట్ కూడా లేని నటులు ఉంటారు. అయినా వరుస ఆఫర్లు వస్తూనే ఉంటాయి. వరుసగా సినిమా అవకాశాలు దక్కుతున్నా, నటన, అందంతో అలరిస్తున్నా.. హిట్ మాత్రం అందనంత .. ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో హద్దులు లేవు. అన్ని భాషలలోనూ నటీనటులకు సమాన అవకాశాలు దక్కుతున్నాయి. ఒకప్పుడు టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు వెళ్లి సినిమా అవకాశాలు అందుకోవడం చాలా కష్టంగా ఉండేది. ప్రస్తుతం బాలీవుడ్ మాత్రమే కాదు అన్ని భాషల సినిమాలు చేసే అవకాశం అందుకుంటున్నారు హీరోయిన్లు. ఈ భాషలో సక్సెస్ అందుకోలేకున్నా, అవకాశాలు తగ్గినా ఏ మాత్రం ఆలోచించకుండా వేరే భాషల వైపు దృష్టిపెడుతున్నారు. ప్రస్తుతం ఆ జాబితాలో చేరింది యంగ్? బ్యూటీ కృతిశెట్టి. సౌత్ ఇండియన్ సినిమాల్లో తనకంటూ గుర్తింపును సాధించుకున్న యంగ్ బ్యూటీలలో ఒకరు కృతి. 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం తమిళ సినిమాల్లోనూ రాణిస్తోంది. తనకు ఇష్టమైన హీరోలు చాలా మంది ఉన్నారు కానీ, ఒక్క హీరోకి మాత్రమే తను పెద్ద ఫ్యాన్ అంటోంది కృతి.

ఆ హీరో సినిమాలు వస్తే ఆమె మొదటి వరుసలో కూర్చొని చూస్తుందట. ఆ హీరో పేరు వింటేనే ఆమె కళ్లు మెరిసిపోతాయట. ఇంతకీ, కృతి మనసు దోచేసిన ఆ హీరో ఎవరో తాజాగా చెప్పి అందరికీ షాకిచ్చింది కృతి. కార్తీ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని చెప్పింది. ఆయనకు తాను పెద్ద ఫ్యాన్ అని, ఆయన సినిమాలను ఫస్ట్ సీట్‌లో కూర్చుని చూసేదానిని అని అప్పటి రోజులని గుర్తు చేసుకుంది.

ప్రస్తుతం కృతి తెలుగుతోపాటు తమిళంలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. డిసెంబర్?లో కృతి నటించిన మూడు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. మొదటిది 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', ప్రదీప్ రంగనాథన్‌తో జోడీగా, విగ్నేష్ శివన్ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ సినిమా డిసెంబర్ 18న రిలీజ్ అవుతోంది. రొమాంటిక్ కామెడీగా ఉన్న ఈ చిత్రం, ఆమె కొత్త లుక్‌తో అందరినీ ఆకట్టుకోవచ్చని ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. రవి మోహన్?తో 'జీని' అనే సినిమాలోనూ నటిస్తోంది కృతి. ఈ సినిమా డిసెంబర్ 25న విడుదల కానుంది. కార్తీతో జోడీగా వస్తున్న 'వా వాథియార్'. ఈ సినిమా డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది కృతి. కాంపిటీషన్ అనే పదానికి తాను పెద్దగా విలువ ఇవ్వనని, ఇండస్ట్రీలో ఎవరి అవకాశాలు వారికే ఉంటాయని చెప్పింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 12 2025 



రంగుల ప్రపంచంలోకి దూసుకొచ్చింది ఓ తార.. ఆటంకాలు, అడ్డంకులు దాటుకుని ఆత్మవిశ్వాసంతో సినీ ప్రయాణం చేస్తోంది యువనటి హేమ పోతన. అందం-అభినయంతో సినీ రంగంలో బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుంటోంది. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినా, దుఃఖాన్ని బలంగా మార్చుకుని జీవితాన్ని స్వయంగా తీర్చిదిద్దుకుంటోంది. విజయవాడకు చెందిన హేమ చిన్నప్పటి నుంచే జిజ్ఞాస, ధైర్యం అనే రెండు విలువలను ఒడిసిపట్టుకుని పెరిగింది. తల్లిదండ్రులు లేని లోటు ఉన్నప్పటికీ, బాధకు లోనవకుండా, “నా జీవితాన్ని నేను నిర్మించుకుంటాను” అనే స్పష్టమైన సంకల్పంతో హైదరాబాదులో అడుగుపెట్టింది. ఆ ధైర్యమే 2013లో ఆమెను మిస్ హైదరాబాద్ కిరీటం దక్కేలా చేసింది. అక్కడి నుంచి ఆమె ప్రయాణం కొత్త మలుపు తీసుకుంది.

సినిమాలపై మక్కువతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన హేమ, 100% లవ్, చలాకీ, కాఫీబార్, రాజ్.. తదితర సినిమాల్లో నటించి తన నటన ప్రతిభను చూపించింది. ఒక రోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఆమె జీవితాన్ని పూర్తిగా కుదిపేసింది. డాక్టర్లు కూడా చేతులెత్తేసేంత తీవ్ర పరిస్థితి. కానీ ఆమె మాత్రం ఓడిపోలేదు. మళ్లీ నిలబడింది. ఆ ప్రమాదం ఆమెను ఆపలేదు - మరింత శక్తివంతురాలిని చేసింది. తాజాగా హేమ ‘మదం’ అనే గ్రామీణ నేపథ్య చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తోంది. కథలో భావోద్వేగం, నటనకు విపరీతమైన స్కోప్ ఉన్న ఈ సినిమాతో తన ప్రతిభను మరొక మెట్టుకు తీసుకెళ్లాలని ఆమె లక్ష్యం. సినీ ఇండస్ట్రీలో గాడ్‌ఫాదర్ లేకపోయినా, తన ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడే స్వభావం ఆమెను ఇండస్ట్రీలో వరుస అవకాశాలు దక్కించుకునేలా చేశాయి. ప్రేక్షకుల అభిమానం పెరుగుతోంది. హేమ పోతన ప్రయాణం.. సినిమాను మించిన కథ, పట్టుదలతో కొనసాగుతోన్న విజయం. సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ముందుకు సాగుతోంది ఈ వర్ధమాన నటి.







నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



సీరత్ కపూర్